


తొలి సమయం
దిన పత్రిక
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 188 ఆదివారం 13-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

# కవిత X మల్లన్న

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆఫీసుపై దాడి

**కల్వకుంట్ల కవితపై మల్లన్న వ్యాఖ్యలతో జాగృతి కార్యకర్తల ఆగ్రహం**

**కార్యాలయం అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం.. మల్లన్నపైకి దూసుకెళ్లేందుకు ప్రయత్నం**

**అడ్డుకున్న గన్‌మెన్, కార్యాలయ సిబ్బంది.. తీవ్ర తోపులాట.. పలువురికి గాయాలు**

**గన్‌మెన్ కాల్పులు.. ఇరు వర్గాలపై కేసులు.. జాగృతి కార్యకర్త ఒకరికి ఆస్పత్రిలో చికిత్స**

**నాపై హత్యాయత్నం చేయించిన కవిత.. ఆమె ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలి: మల్లన్న**



**పీర్జాదిగూడ/రాంనగర్/హైదరాబాద్ సిటీ, జూలై 13:** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్ కార్యాలయంపై జాగృతి కార్యకర్తలు దాడి చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై మల్లన్న చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహించి ఈ దాడికి పాల్పడ్డారు. ఆదివారం ఉదయం 11.30 గంటల ప్రాంతంలో 30 మంది జాగృతి కార్యకర్తలు బోడుప్పల్‌లోని తీన్మార్ మల్లన్నకు చెందిన క్యూ న్యూస్ కార్యాలయానికి వచ్చారు. 'జై కవితక్క' అంటూ నినాదాలు చేస్తూ మల్లన్న క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆఫీసులోని అద్దాలు, కుర్చీలను ధ్వంసం చేశారు. వారిని అడ్డుకునేందుకు క్యూన్యూస్ సిబ్బంది, మల్లన్న గన్‌మెన్ ప్రయత్నించారు. ఈ క్రమంలో వారి మధ్య తీవ్ర తోపులాట జరుగగా.. పలువురికి గాయాలయ్యాయి. కార్యాలయంలో మల్లన్న కూర్చున్న చాంబర్‌లోకి చొచ్చుకెళ్లేందుకు జాగృతి కార్యకర్తలు ప్రయత్నించగా.. గన్‌మెన్ అడ్డుకున్నారు. అయినా వారు వెనక్కి తగ్గకపోవడంతో కాల్పులు జరిపారు. దీంతో అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఏం జరుగుతుందో కొద్దిసేపు ఎవరికీ అర్థం కాలేదు. దాడి అనంతరం క్యూ న్యూస్ కార్యాలయంలో ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఆ వీడియోల్లో క్యూన్యూస్ కార్యాలయ ప్రాంగణం రక్తసిక్తంగా మారినట్టు కనిపించింది. దాడి క్రమంలో క్యూన్యూసలో పనిచేసే సిబ్బందితోపాటు, జాగృతి కార్యకర్తలకూ గాయాలయ్యాయి. దాడిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేతి వేలికి కూడా గాయమైంది. దాడి ఘటనలో ముషీరాబాద్‌లోని గాంధీనగర్‌కు చెందిన జాగృతి కార్యకర్త సాయి గాయపడ్డారు. ఆయనను రాంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కుడి చేతికి బలమైన గాయం కాగా.. తెగిన చోట కుట్లు వేశారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే మల్లన్న గన్‌మెన్ జరిపిన కాల్పుల్లో సాయి చేతికి బుల్లెట్ తగలడం వల్లే.. లోతైన గాయమైందని జాగృతి కార్యకర్తలు చెబుతున్నారు. కానీ, కాల్పుల్లో ఎవరికీ బుల్లెట్ గాయాలు కాలేదని మల్కాజ్‌గిరి జోన్ డీసీపీ పద్మజారెడ్డి తెలిపారు. క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి విషయం తెలుసుకున్న డీసీపీ వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. వివరాలు అడిగి తెలుసుకోవడంతోపాటు మల్లన్న గన్‌మెన్ కాల్పులు జరిపిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. బుల్లెట్‌లకు సంబంధించిన షెల్స్ కోసం గాలింపు చేపట్టారు. కొన్ని బుల్లెట్‌లు రూఫ్‌కి తగలగా, మరికొన్ని గ్లాస్‌కు తగిలినట్లు గుర్తించారు. ఈ ఘటనలో ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశామని మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి తెలిపారు. ఎమ్మెల్సీ కవిత ప్రోద్బలంతో ఆమె అనుచరులు దాడి చేశారన్న మల్లన్న ఫిర్యాదు మేరకు.. వారిపై బీఎన్ఎస సెక్షన్‌లు 191(2), 191(3), 333, 109, 324(4), 351(3), 132, రె/విత్ 190, 49 ప్రకారం కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**మంచిర్యాల, జూలై 13 :** రాష్ట్రంలో కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కంకణం కట్టుకుందని ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క తెలిపారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో డ్వాక్రా సంఘాలను పూర్తిగా గాలికి వదిలేశారని, మహిళా సంఘాలను మహాలక్ష్మిగా భావించి కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తోందని అన్నారు. మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఆయన ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు. దండేపల్లి మండలం రెబ్బనపల్లిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి మాట్లాడారు. రూ. 21,630 కోట్లతో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి నెలా 12 నుంచి 25 తేదీ వరకు క్రమం తప్పకుండా మహిళా సంఘాలకు చెక్కులను పంపిణీ చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి మూల కారణమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు ఒక ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. ప్రాణహిత-చెవెళ్ల ప్రాజెక్టును తిరిగి ప్రారంభించి రైతులకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు.

## డిసెంబరులో గగన్‌యాన్

**చెన్నై, జూలై 13:** మానవులను అంతరిక్షంలోకి పంపే గగన్‌యాన్ మిషన్‌లో భాగంగా వచ్చే డిసెంబరులో మానవరహిత రాకెట్ ప్రయోగం జరపనున్నట్లు ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ ప్రకటించారు. తమిళనాడులోని కన్నియాకుమారి జిల్లా కులశేఖర పట్టణంలో యువ శాస్త్రవేత్తల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా నారాయణన్ మీడియాతో మాట్లాడుతూ.. 'గగన్‌యాన్' మిషన్ ద్వారా ఒక భారతీయుడిని ఏవోజీ పద్ధతి ప్రకారం రాకెట్‌లో అంతరిక్షానికి పంపి.. అక్కడ పరిశోధనల అనంతరం మళ్లీ భూమి మీదకు తీసుకురానున్నామని చెప్పారు.

## స్థానిక ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలి

**పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు సూచన**



**రాంనగర్/హైదరాబాద్, జూలై 13:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు బీజేపీ శ్రేణులు సిద్ధం కావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సూచించారు. బీజేపీ సిద్ధాంతాలు, మోదీ ప్రభు త్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఆదివారం బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్ ఆధ్వర్యంలో రాంచందర్‌రావును ఆయన నివాసంలో శాలువాకప్పి సత్కరించారు.



# బోనమెత్తిన భాగ్యనగరం

## మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్

**- హైదరాబాద్‌లో బోనాల శోభ.. భక్త జనసంద్రమైన లష్కర్ - గోల్కొండ కోటలో ఘనంగా 6వ బోనం**



**హైదరాబాద్, జూలై 13:** హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలు ఆదివారం బోనాల శోభతో కళకళలాడాయి. సికింద్రాబాద్‌లోని ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి దేవాలయంలో లష్కర్ బోనాల జాతర ఆదివారం ప్రారంభమయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఉదయం 11.32 గంటలకు మహంకాళి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. రేవంత్‌ను అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతించారు. అంతకుముందు తెల్లవారుజామున 4 గంటలకు మంత్రి పొన్నంప్రభాకర్ అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. బోనాల సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు, శివసత్తులు, జోగినీలు.. బోనాలు, తొట్టెలు, ఒడి బియ్యం సమర్పిస్తూ అమ్మవారిని దర్శించుకున్నారు. ఇక, హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, రాజ్యసభ సభ్యులు ఎం.అనిల్‌కుమార్ యాదవ్, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాసయాదవ్, దానం నాగేందర్, చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖరరెడ్డి, ముఠా గోపాల్, శ్రీగణేష్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, దేవాదాయ శాఖ కమిషనర్ శైలజా రామయ్యార్, కలెక్టర్ దాసరి హరిచందన, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, ఉజ్జయినీ మహాకాళి ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కల్వ సుజాత, మాజీ ఎంపీ వి.హన్మంతరావు, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ మేయర్ బండ కార్తీకరెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు తదితర ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## రేపు ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్

**పీవీ సంస్మరణ సభలో పాల్గొనే చాన్స్**
**అక్కడే ఏపీ సీఎం చంద్రబాబుతో వేదిక పంచుకోనున్న రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్, జూలై 13** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన ఖరారైనట్టు తెలిసింది. మంగళవారం (15న) మధ్యాహ్నమే ఆయన ఢిల్లీ వెళతారని.. 16, 17 తేదీల్లోనూ అక్కడే ఉంటారని సమాచారం. బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలవడంతో పాటు పార్టీ అధిష్ఠానంతో భేటీకానున్నట్టు తెలిసింది. 15న సాయంత్రం ఢిల్లీలో జరిగే మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ సభలో సీఎం పాల్గొనే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి. ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో.. ఇరు తెలుగు రాష్ట్రాల సీఎంలు ఒకే వేదికను పంచుకునే అవకాశం ఉంది.

## పాలన అంటే శంకుస్థాపనలే కాదు : కేటీఆర్



**హైదరాబాద్, జూలై 13 :** పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని, అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా ఈనాడు తెలంగాణ రెండు అద్భుత ఫలితాలను సాధించిందని చెప్పారు. ఒకటి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయితే, రెండవది యాదాద్రి థర్మల్ ప్లాంట్ అని తెలిపారు. సీతారామ ద్వారా ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందుతుందన్నారు. దామరచర్ల అల్ట్రా మెగా ?థర్మల్ ప్లాంట్‌లోని యూనిట్ వన్ 72 గంటల కోడ్(సీఓడీ)ను విజయవంతంగా పూర్తి చేసిందని తెలిపారు. ఈమేరకు కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.

# ఖబడ్దార్ మల్లన్న తీరు మార్చుకో

**మహిళాలకు నువ్విచ్చే గౌరవం ఇదేనా - తీన్మార్ మల్లన్నపై బిఆర్ఎస్ నాయకుడు మిట్టపల్లి కిరణ్ ఆగ్రహం**



**తొలిసమయం, కొత్తగూడెం, జులై 13 :** మీడియా ముసుగులో ఏది పడితే అది మాట్లాడుతు నేను జర్నలిస్ట్ అంటూ ఒళ్ళు కొవ్వెక్కి వ్యవహరిస్తే ప్రజలు ఊరుకోరని బిఆర్ఎస్ నాయకుడు మిట్టపల్లి కిరణ్ తీన్మార్ మల్లన్నపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితపై చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయంగా ఉన్నాయని ఏ మహిళపై కూడ ఎవరూ చేయకూడ నటువంటి జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం అతనిలో అహం కారం ధోరణికి నిదర్శనమన్నారు. తానే కాబోయే బీసీ సీఎం అనే ఊహల్లో ఉన్న మల్లన్న కవిత బీసీ ఉద్యమం చేస్తుంటే తట్టుకోలేక నువ్వేందుకు ఉద్యమం చేస్తున్నావ్ నువ్వెవరు నీకు బీసీలతో కంచం పొత్తు ఉందా..? మంచం పొత్తు ఉందా?.. అని ఆమెను ప్రశ్నించాడాన్ని పార్టీలకు అతీతంగా మహిళా నాయకులు, మహిళలు ముక్త కంఠంతో ఖండించాలన్నారు. ఓ మహిళా నేత వ్యక్తిత్వాన్ని కించ పరిచేలా ఉన్నాయని ఆయన అసహనం వ్యక్తం చేశారు. మల్లన్న ఆఫీస్ పై దాడి చేయడం కరెక్టా కాదా అన్నది పక్కన పెడితే అసలు ఇలాంటి వ్యాఖ్యలను మహిళా నేతపై ఎలా చేస్తారన్న ఆయన ఎంపిక చేసుకుని మరీ బూతుల దాడి చేస్తున్న ఆయనపై ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకోవాలన్నారు.

## ఆర్డినెన్స్ ద్వారా బీసీ రిజర్వేషన్లు అంటే

# ముమ్మాటికి రాజకీయ డ్రామాయే

**- 9వ షెడ్యూల్లో చేర్చడం ఒక్కటే పరిష్కారం - గత్యంతరం లేని పరిస్థితి లోనే బీసీ రిజర్వేషన్ 23శాతం కేటాయించి**

**- 2019 ఎన్నికలు నిర్వహించారు - మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత.**



**తొలి సమయం మహబూబాబాద్ జూలై 13:** తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టకుండా ఆర్డినెన్స్ ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అంటే ముమ్మాటికి రాజకీయ డ్రామాయే అని మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు రైతు సమస్యలు అదేవిధంగా బీసీ ఆర్డినెన్స్ పైన మాజీ ఎంపీ మాలోత్ కవిత క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచినవే కానీ ఆయా రాష్ట్రాల స్థానిక పరిస్థితులకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్లు కల్పించుకునే విధంగా రాజ్యాంగం తొలి రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్ర అసెంబ్లీలకు అధికారం ఇచ్చింది అన్నారు. ఈ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించిన అధికారంతో తమిళనాడు బీహార్ ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలు బీసీలకు కొంత రిజర్వేషన్లు కల్పించాయని అన్నారు 1993లో ఇందిరా సహాని వర్సెస్ ఇండియన్ గవర్నమెంట్ కేసులో సుప్రీంకోర్టు రిజర్వేషన్లను మొత్తంగా 50 శాతానికి మించ కూడదు అని గరిష్ట పరిమితి విధిస్తూ తీర్పు నిచ్చింది అన్నారు, అయితే తమిళనాడు రాష్ట్రంలో అప్పటికే 69% రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు అన్నారు.. 2013లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ ఉండగా ఆ రిజర్వేషన్లను సుప్రీంకోర్టు విధించిన 50% గరిష్ట పరిమితికి విరుద్ధమని హైకోర్టు సుప్రీంకోర్టులు స్పష్టం చేయడంతో తెలంగాణ ఉద్యమం నేపథ్యంలో ఈ ఒక్కసారి పాత పద్ధతిలో అవకాశం ఇవ్వాలని ఆ తర్వాత పాలకమండలి ఎన్నికల్లో 50 శాతం గరిష్ట పరిమితి నిబంధనను పాటిస్తామని కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అఫిడవిట్ ఇచ్చింది అని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2018 లో కెసిఆర్ బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఆర్డినెన్స్ తెచ్చి దానికి జీవో 396 ఇచ్చింది అన్నారు. ఆ జీవోను సవాల్ చేస్తూ కాంగ్రెస్ సర్పంచ్ స్వప్న రెడ్డి సర్పంచుల సంఘం నాయకుడు గోపాల్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ వేశారని అన్నారు హైకోర్టు ఆ జీవో కొట్టివేగా దానిపై కేసీఆర్ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలు చేసిందన్నారు ఎట్టి పరిస్థితుల్లోనూ 50% గరిష్ట పరిమితి దాటోదని హైకోర్టు తీర్పును సమర్థించిందన్నారు గత్యంతరం లేని పరిస్థితుల్లో కేసీఆర్ బీసీ రిజర్వేషన్ల 23% కేటాయించి 2019 లో ఎన్నికలు నిర్వహించారన్నారు వాస్తవాలు పలు కోర్టు తీర్పులు పక్కనపెట్టి కేవలం ఓట్ల కోసం కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ పేరిట అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని నిప్పులు చెరిగారు బీసీ సమాజం నుంచి పది రూపాల్లో వచ్చిన తీవ్ర ఉద్యమ నేపథ్యంలో బిసి డెడికేటెడ్ కమిషన్ కుల గణన ఆ తదుపరి 42 శాతం రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీ శాసనమండలిలో పెట్టడం జరిగింది అన్నారు టిఆర్ఎస్ పార్టీ బిల్లుకు సంపూర్ణంగా మద్దతుని చ్చిందని తెలిపారు శాసనసభలు ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్లు అంటే ముమ్మాటికి బీసీ సమాజాన్ని వంచన చేయడమే అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మాజీ జెడ్పీ చైర్ పర్సన్ అంబోతు బిందు మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి ఇయాల మురళీధర్ రెడ్డి పేర్ల శ్రీనివాసు యాకూబ్ రెడ్డి ముత్యం వెంకన్న గౌడ్ మాజీ జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు

## సీఎం వెహికల్‌లోనే ఉజ్జయిని మహంకాళి బోనాల్లో పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం వరంగల్ జూలై 13**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించగా, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తల్లికి బోనం ఎత్తి ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉజ్జయిని మహంకాళి బోనాలు కన్నులపండుగలా నిర్వహించబడ్డాయి. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల సందర్భంగా ఉమ్మడి హైదరాబాద్ నగరంతో పాటు,మొత్తం తెలంగాణ ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ ు "రాష్ట్రంలో ఎటువంటి కష్టాలు లేకుండా, మంచి వర్షాలు కురిసి పంటలు పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించాం."అదే విధంగా, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేవాదాయ శాఖతో పాటు ఇతర శాఖల సమన్వయంతో బోనాల ఏర్పాట్లు ఎంతో వైభవంగా జరిగాయని వెల్లడించారు. సురేఖ తెలిపారు ప్రకారం:జూన్ 26న గోల్కొండ బోనాలతో ప్రారంభమైన ఈ ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు జూలై 1న బల్కంపేట శ్రీ రేణుకా ఎల్లమ్మ కళ్యాణంఇప్పుడు చారిత్రాత్మక లష్కర్ బోనాలతో మరింత వైభవంగా కొనసాగు తున్నాయి.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా ముఖ్య మంత్రి సహాయ నిధి

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**తొలి సమయం వరంగల్ జూలై 13** స్టేషన్ ఘనపూర్ మండలం నష్కల్ గ్రామానికి చెందిన పాశం అభిలాష్ యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 1లక్ష 65రూపాయల %ూజ%ని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు.

## తొర్రూర్ 5వ వార్డు విశ్రాంత ఉపాధ్యాయుడు కేతిరెడ్డి జనార్దన్ రెడ్డి కుటుంబానికి పరామర్శ

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**తొలి సమయం తొర్రూరు జూలై 13**

తొర్రూరు మున్సిపాలిటీ లో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా నేడు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అనంతరం తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు నివాసి మడి పెద్ది శంకర్ భార్య మడి పెద్ది శాంత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా నేరు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళంపల్లి శ్రీనివాస్ ,పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మండల మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, ధరావత్ జై సింగ్, కర్నే నాగరాజు, తూర్పాటి రవి, పేర్ల జంపా, బోలగాని వెంకన్న, తొర్రూర్ బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు, బొమ్మెర వినోద్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో వర్గ పోరు ఝాన్సీ రెడ్డి

# సొంత ఊరు చెర్లపాలెంలో



**తొలి సమయం తొర్రూరు జూలై 13**

తొర్రూర్ మండలం చర్లపాలెం గ్రామంలో బయటపడుతున్న కాంగ్రెస్ వర్గ పోరు సాక్ష్యత్తు తన సొంత ఊరి నుండే పతనం ప్రారంభం సొంత ఊరిలోనే కనీసం ఝాన్సీ రెడ్డి పేరు తలవని కాంగ్రెస్ కార్యకర్తలు. పార్టీ కార్యకర్తలనే కలుపుకొని పోలేని ఈ ఝాన్సీ రెడ్డి ఇక పాలకుర్తి ప్రజలకు ఏం చేస్తుంది అని నియోజకవర్గంలో గుసగుసలు. టెంట్లు కూలగొట్టి మరీ వచ్చినా ఇంచార్జిలను తరిమినా చెర్లపాలెం కాంగ్రెస్ కార్యకర్తలు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్ద వంగర ఆధ్వర్యంలో గొడుగుల పంపిణి



**తొలి సమయం పెద్ద వంగర జులై 13**

పెద్ద వంగర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పూర్వ జిల్లా గవర్నర్ కుందూరు వెంక రెడ్డి జన్మదిన పురస్కరించుకొని నిరుపేదలకు సర్వీస్ ఆక్టివిటీ క్రింద కూరగాయలు అమ్ముకునే నిరుపేదలకు గొడుగుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు తంగేళ్లపల్లి మల్లికార్జున చారి మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయాలనే సంకల్పంతో లైన్స్ క్లబ్ ముందంజలో ఉందని పెద్దవంగర లైన్స్ క్లబ్ ను అన్ని కార్యక్రమాలలో జిల్లాలో ముందంజలో ఉంచడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ ప్రెసిడెంట్ సిరి శ్రీనివాస్, సెక్రెటరీ రాపోలు శ్రీనివాస్,ట్రెజరర్ ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి,అన్నపురం రవి, ముత్తినేని శ్రీనివాస్,సుభాష్ చంద్రబోస్,జలగం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల్ రెడ్డి వర్ధంతి

**తొలి సమయం నెల్లికుదురు. జులై 14:**



నెల్లికుదురు మండలం పార్వతమ్మగూడెం గ్రామంలో జన్మించి మండల, జిల్లా,రాష్ట్ర రాజకీయాల్లో తన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు కొమ్మాల్ రెడ్డి గారు. మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి గారి తండ్రి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్నేహశీలి, పేదల పెన్నిధి, జనహృదయనేత, కరుడుగట్టిన కాంగ్రెస్ వాది, అలుపెరుగని పోరాట యోధుడు, మృదుస్వభావి , ఉమ్మడి వరంగల్ కాంగ్రెస్ పార్టీ మహానేత, ప్రజా సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన మనసున్న మారాజు, మాజీ పీసీసీ సభ్యులు కొమ్మాల్ రెడ్డి గారి వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలో అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. కొమ్మాల్ రెడ్డి గారికి గ్రామ ప్రజలు, మండల నాయకులు కొమ్మాల్ రెడ్డి గారి సేవలను గుర్తుచేసుకున్నారు.

### కరీంనగర్ మహిళా పోలీస్ స్టేషన్

# సీఐ శ్రీలతపై కేసు నమోదు

**తొలి సమయం వరంగల్ జూలై 13**



చొప్పదండికి చెందిన దంపతుల వ్యక్తిగత వివాదం మరింత మలుపు తిరిగింది. ఈ వ్యవహారంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ శ్రీలతపై అత్యుత్సాహం, వెకిలి వ్యవహారం ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.భార్య తరపు బంధువుల ఒత్తిడితో, నిరాధారంగా భర్త శ్రావణ్ కుమార్పై పలు కేసులు నమోదు చేశారని ఆరోపణలు వచ్చాయి. దీనిపై తీవ్ర మనస్తాపానికి గురైన శ్రావణ్ కుమార్, తనపై అక్రమంగా కేసులు పెట్టారంటూ ఆత్మహత్యకు పాల్పడ్డారు.ఈ ఘటనపై పోలీసు శాఖ విచారణ చేపట్టి, బాధ్యత వహించిన అధికారిణి అయిన సీఐ శ్రీలతపై కేసు నమోదు చేసింది. ప్రస్తుతం ఈ వ్యవహారం కరీంనగర్ జిల్లాలో సంచలనంగా మారింది.

## కల్వకుంట్ల కవితకు కాంగ్రెస్ మద్దతు తీన్మార్ మల్లన్నకు బిగ్ షాక్

**తొలి సమయం వరంగల్ జూలై 13**



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తీన్మార్ మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండనీయమని, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది.ఈ నేపథ్యంలో టీపీసీసీ నాయకుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ "మల్లన్న చేసిన వ్యాఖ్యలు గర్హనీయమైనవే. మహిళలను గౌరవించడం మన సంస్కృతిలో భాగం. కవిత వంటి మహిళా ప్రజాప్రతినిధులపై ఈ తరహా వ్యాఖ్యలు మర్యాదలకు విరుద్ధం." అని అన్నారు."ఈ వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ కవితకు మద్దతుగా నిలుస్తోంది," అని స్పష్టం చేశారు.తీన్మార్ మల్లన్నకు ఇది రెండుపార్టీల మధ్య రాజకీయ విషయంగా కాక, నైతిక అంశంగా పరిణమించింది. ఆయన వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## విడాకులు మంజూరవ్వడంతో పునర్జన్మ భావన 40 లీటర్ల పాలతో స్నానం చేసిన భర్త




**తొలి సమయం వరంగల్ జూలై 13**

అస్సాం రాష్ట్రం నల్బాడీ జిల్లా ముకుల్మువా గ్రామంలో ఓ భర్త తన విడాకుల ఆనందాన్ని భిన్నంగా వ్యక్తపరిచాడు. మాణిక్ అలీ అనే వ్యక్తి, భార్యతో విడాకులు మంజూరవ్వడంతో "పునర్జన్మ" పొందినట్లు భావిస్తూ 40 లీటర్ల పాలు పోసుకుని స్నానం చేశాడు.భార్య రెండుసార్లు తన ప్రియుడితో పారిపోయి తిరిగి వచ్చిన విషయం వెల్లడించిన మాణిక్ అలీ,"నా బిడ్డ కోసం మేమిద్దరం కలిసే ఉండాలని చాలాసార్లు ప్రయత్నించాను. కానీ ఆమె మారకపోవడంతో చివరికి విడాకులు తీసుకోవాల్సి వచ్చింది" అని చెప్పారు.తనపై మిగిలిన బరువును తుడిచేసుకున్న భావనలో,"ఇప్పుడు నా కొత్త జీవితం మొదలవుతుంది. దీనికి గుర్తుగా పాలతో శుద్ధిగా స్నానం చేను" అంటూ తన భావోద్వేగాన్ని వ్యక్తం చేశాడు.సమాజిక స్పందన:ఈ సంఘటన స్థానికంగా వైరల్గా మారింది. కొందరు మాణిక్ అలీ నిర్ణయాన్ని ధైర్యంగా అభివర్ణిస్తే, మరికొందరు మాత్రం ఈ విధమైన ప్రదర్శన అవసరమా? అనే కోణంలో ఆలోచనకు తావిచ్చారు.

## హన్మకొండ కమలాపూర్ ఉప్పల్లో ఆర్వోబి పనుల ఆలస్యంపై కాంగ్రెస్ ఆందోళన




**తొలి సమయం వరంగల్ జూలై 13**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్లో నిర్మాణంలో ఉన్న రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ (ఆర్వోబి) పనుల ఆలస్యంపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక నెలలుగా పనులు పూర్తి కాకపోవడంతో వాహనదారులు తల్లడిల్లిపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి పక్కనే భారీ ట్రాఫిక్, ధూళితో ఆరోగ్య సమస్యలు చెలరేగుతున్నాయని వాపోయారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు బీజేపీ నేతల నిర్లక్ష్యంపై మండిపడ్డారు. "బండి సంజయ్ ప్రజల కష్టాలపై గానీ, అభివృద్ధి పనులపై గానీ దృష్టి పెట్టడం లేదు. ఆయనకు మత రాజకీయాలే ముఖ్యమైపోయాయి," అంటూ మండిపడ్డారు. ప్రజల అవసరాల కన్నా రాజకీయం, క్షుద్ర విమర్శలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు.

# యూరియా సరఫరా సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




**తొలి సమయం వరంగల్ జూలై 13**

యూరియా సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో యూరియా నిల్వలు, సరఫరా,రైతులకు అందుబాటు వంటి అంశాలపై వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సీజన్లో రైతులకు అవసరమైన పరిమాణంలో యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండలాల వారీగా యూరియా నిల్వలు డిమాండ్ సరఫరా వివరాలను సమగ్రంగా విశ్లేషించి సమయానికి ఎరువులు అందేలా చూడాలని అధికారులను సూచించారు. అలాగే నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ అంశం లో వ్యవసాయ శాఖ అధికారులు ముందుండి పని చేయాలన్నారు. రైతులు ఎరువుల కొరత లేకుండా చూడాలని, అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సొసైటీలు, ప్రైవేట్ డీలర్ల ద్వారా సరిపడా యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.నిర్ణయించిన ధర కంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈపాస్ విధానం ద్వారానే యూరియా సరఫరా చేయాలన్నారు.యూరియా సరఫరా నివేదిక ప్రతిరోజు సమర్పించాలన్నారు. యూరియా సరఫరా సజావుగా జరుగుటకు గ్రామాల వారిగా మ్యాపింగ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైతే రైతులను రద్దీ తగ్గించుటకు ముందుగానే టోకెన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.సంబంధిత అధికారులు తరచుగా క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి ఇన్చార్జ్, జిల్లా ఉద్యానవనాధికారి శ్రీనివాస రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు, మండల ఉద్యానవనాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండమీది అనంతమ్మ మృతికి బీసీ సంఘం నాయకుల పరామర్శ

**తొలి సమయం వరంగల్ జూలై 13**

వరంగల్, తూర్పు నియోజకవర్గం 40వ డివిజన్, ఉర్సు బొడ్రాయి:కన్నతల్లి ఫౌండేషన్ మరియు కన్నతల్లి వృద్ధాశ్రయము చైర్మన్ కొండమీది రాజన్ బాబు గారి తల్లి కొండమీది అనంతమ్మ గారు గురువారం నాడు మృతి చెందిన విషాద వార్త తెలుసుకున్న తెలంగాణ బీసీ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయిని భరత్ గారు వారి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయనతో పాటు రాష్ట్ర కన్వీనర్ బండారి దేవేందర్, రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం, వరంగల్ తూర్పు నియోజకవర్గం నగర యూత్ అధ్యక్షుడు నాగుల సాగర్, స్థానిక నాయకులు కొండమీది రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.మరణించిన అనంతమ్మ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు బలాన్ని ప్రసాదించాలంటూ బీసీ సంఘం నాయకులు సానుభూతి తెలిపారు.



## పీడిత ప్రజల పక్షపాతి ప్రతిఘటనోద్యమ కార్యకర్త యాదగిరి యుగంధర్

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి**

**యాదగిరి యుగంధర్ సంతాప సభలో - సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కే గోవర్ధన్**




**తొలిసమయం,కొత్తగూడ,జులై 13**

పీడిత ప్రజల పక్షపాతి ప్రతిఘటనోద్యమ కార్యకర్త కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై పోరాడుదాం అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కే గోవర్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తగూడ మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఇడంపాక శ్రీశైలం ఆధ్వర్యంలో యాదగిరి యుగంధర్ సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కే, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కే, గోవర్ధన్ మాట్లాడుతూ...కామ్రేడ్ యాదగిరి యుగంధర్ తను చిన్న వయసు నుంచే విప్లవ కమ్యూనిస్టు భావజాలాన్ని అలవర్చుకొని క్రమంగా తను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో కొనసాగుతున్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో, రైతాంగ ఉద్యమాలలో, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వరి కూలి రేట్లు, తునికాకు, తదితర ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించి, రాజ్యం ప్రయోగించిన రాజ్య హింసలో భాగంగా అనేకమైన అక్రమ కేసులు, నిర్బంధాలు, నెలల తరబడి జైలు జీవితాలు గడిపిన గుండె నిబ్బరంతో మొండిగా దండిగా విప్లవోద్యమంలో తను చివరి శ్వాస వరకు విప్లవోద్యమంలో పనిచేసి అమరుడైన యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై నేడు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఉద్యమకారులను అంచి వేస్తున్న అక్రమంగా జైల్లో బంధిస్తూ ఎన్కౌంటర్లు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అంతిమంగా కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై తుది కంఠ పోరాడుదామని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ,నందగిరి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న, పూనెం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. వజ్జ సారయ్య, బూర్కా వెంకటయ్య, ఆగబోయిన నరసక్క పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు, నాయి బ్రాహ్మణ సంఘం నోపా సభ్యులు లింగంపల్లి దయానంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిడతపల్లి యాకయ్య, గుజ్జు దేవేందర్, ఎలకంటి రాజేందర్ లు పాల్గొని ప్రసంగించారు.వీరితోపాటు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# హామీల హారతి కాదు.. పెన్షన్ల పంపిణీ కావాలి!

**తోలి సమయము దంతాలపల్లి జూలై 13 2025**

మహబూబాబాద్ జిల్లా, దంతాలపల్లి మండలంలో దుర్భరమైన దుస్థితి నెలకొంది. పెద్దముప్పారం గ్రామానికి చెందిన 60 ఏళ్ల భవన నిర్మాణ కార్మికుడు ఎస్.కె. బాబుకి వృద్ధాప్య పింఛను రాక, పూట గడవడం కష్టమవుతోంది. ఈ కఠినమైన పరిస్థితికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే కారణమని బహుజన్ సమాజ్ పార్టీ (బసపా) ఆరోపించింది2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల హారతిని ప్రజల హక్కుల ప్రాప్తిగా మార్చాలని బసపా డిమాండ్ చేసింది. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించి, అర్హులైన వృద్ధులకు కొత్త పింఛన్లు మంజూరు చేయాలని బసపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను గట్టిగా స్పష్టం చేశారు.లేకపోతే, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కష్టాలు తప్పవని బసపా హెచ్చరించింది. అంతేకాకుండా, పింఛన్లు మంజూరు చేయని పక్షంలో, మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని, హక్కులకై పోరాటాల పంక్తిలో నిలబడతామని శ్రీను తెలిపారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

